విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 10, నవంబర్ 2022

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన జగదీష్‌కి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు : అలుపెరుగని ఉద్యమ పోరాటాలు చేసిన డి.జగదీష్ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ కారుడికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా విప్లవ దినోత్సవం రోజున విజయవాడలో ఎన్నిక చేశారు. బుధవారం గుంతకల్లు పట్టణానికి మొదటిసారిగా ఆయన విచ్చేశారు. ఆయనకు గుంతకల్లు సిపిఐ నాయకులు సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్‌లు గజామాలవేసి ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని బీరప్ప గుడి హమాలి కార్యలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా సిపిఐ పార్టీ కార్యాలయం వరకు పట్టణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలని దేవరగుడి జగదీష్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ టపాసులు పేలుస్తూ భాజా బజంత్రీలతో కామ్రేడ్ ల నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు.మెయిన్ రోడ్డు మీదగా స్వతంత్ర సమరయోధులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి జగదీష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా దేవరగుడి జగదీష్ ఎన్నికైనందుకు ఆయన చేతుల మీదుగా 20 కేజీల కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఆయనకు సిపిఐ నాయకులు శాలువాల తో సన్మానించారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమితి సభ్యులుగా ఎన్నికైన కె.మురళీకృష్ణకి శాలువకప్పి సన్మానించారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు హమాలీలు అభిమానులు అభినందనలు తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ మైనార్టీ నాయకులు గౌస్ కేకును కట్ చేసి ముస్లిం సంప్రదాయంగా టోపీని ధరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కులయ్య, జి.చిరంజీవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లయప్ప, సిపిఐ నాయకులు మల్లయ్య ,ఉమ్మర్ భాష, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్ ,వినోద్ కుమార్ ,చంద్ర, మహిళా సమైక్య నియోజవర్గం కార్యదర్శి రామాంజినమ్మ, సిపిఐ నాయకులు ,కార్యకర్తలు, హమాలీలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - రాయదుర్గం : వ్యవసాయ సంచాలకులు రాయదుర్గం వారి కార్యాలయం నందు ఎల్ లక్ష్మా నాయక్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాయదుర్గంలో ఐదు మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం నందు సహాయ వ్యవసాయ సంచాల కులు మాట్లాడుతూ రాబోవు రబీ సీజన్‌కు కావలసిన విత్తనాలు ఎరువులు మరియు పురుగుమందులను అన్ని రైతు భరోసా కేంద్రాలలోని రైతులు అందుబాటులో ఉండేలా చూడాలని మండల అధికారులకు సూచించారు నాలభై శాతం రాయితీపై వేరుశనగ విత్తనం కొరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రతి ఒక్క రైతు భరోసా కేంద్రంలో జరిగే చూడాలన్నారు. వేరుశనగ క్వీం టాల్ పూర్తి ధర 8580 రూపాయలు ఉండగా 3432 రూపాయలు రాయితీ పోగా రైతు వాటా కింద 5148 రూపాయలు ఒక క్వింటాలకు రైతు చెల్లించి తమ పేరును రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ విత్తనం కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఎరువులకు సంబంధించి మార్క్ షెడ్ కు ఎటువంటి బకాయిలు లేకుండా సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన పలు రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను రైతులకు పూర్తి ధరకు అందించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. ఐదు మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్ల తొలగింపు

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కనేకల్ రహదారి నుంచి శివరామరెడ్డి కాలనీ మరియు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలకు వెళ్లే రహదారి మొత్తం కంపచెట్లతో కప్పి వేయడంతో స్పందించిన వార్డు సభ్యులు వనికేరిమల్లికార్జున, గ్రామ సర్పంచ్ లలితమ్మ సహకారంతో బుధవారం జెసిబి తో రహదారికి అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించారు. వార్డు సభ్యులు వనికేరి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ ఐటి కళాశాలకు వెళ్లే రహదారి గత అనేక రోజులుగా కంపచెట్లతో నిండిపోయి ఉందని, విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడంతో వాటిని తొలగించడం జరిగిందన్నారు. శివరామరెడ్డి, మరియు చిట్టా కాలనీలో రహదారుల కి అడ్డంగా పెరిగిన కంపచెట్ల విద్యుత్ తీగల లోకి వెళ్లడంతో తరచు విద్యుత్తు కూడా అంతరాయం కలుగుతుందని, వాటన్నింటినీ కూడా గుర్తించి తొలగించినట్లు ఆయన తెలిపారు. కంపచెట్లను తొలగించి రాకపోవులకు అంతరాయం లేకుండా చేయడంతో కాలనీ ప్రజలు వార్డు సభ్యులకి మరియు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు బసవరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని విడపనకల్లు, కొట్టలపల్లి, పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పీహెచ్సీ వైద్యాధికారులు జే.వి శ్రీధర్, హరినాథ్ రెడ్డి, హనీఫ్ అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు వైద్యాధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు ,లేబరేటరీ పరీక్షలు జరిపి వారికి మందులను అందజేశారు. అనంతరం గర్భిణీలు తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత , ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు విడపనకల్లు నందు అంగడి చెన్నప్ప, పాల్తూరు నందు పారిశ్రా మిక వేత్త దండిన శివనంద, కొట్టలపల్లి బావికాట రంగప్ప మెమోరియల్ ట్రస్ట్ సీఈఓ భాస్కర్ నాయుడు లు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. హెల్త్ సూపర్వైజరులు,ఎం ఎల్‌హెచ్‌పిలు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలు,అంగనవాడి,ఆశాకార్యకర్తలు,గర్భిణీలు పాల్గొన్నారు.

పశువులకు వ్యాపించిన చర్మ వ్యాధిపై స్పందించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ, వజ్రకరూరు మండలంలోని అనేక గ్రామాల్లోపశువులకు ముద్ద చర్మం వ్యాధి(లంపి స్కిన్) వ్యాపించడంతో అనేక పశువులు అనారోగ్యానికి గురయ్యాయని, దీనిపై పశు వైద్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి వ్యాధి నిర్మూలనకు తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వజ్రకరూరు మండలం చిన్న హోతూరు గ్రామంలో అనేక పశువులు ఈ వ్యాధి బారిన పడ్డాయని ఆ గ్రామస్తులు తెలిపారు. ఉరవకొండ మండలంలో కూడా పలు గ్రామాల్లో పశువులకు ఈ వ్యాధి సంక్రమించినట్లు రైతులు తెలిపారు. పశువుల చర్మంపై గుండ్రంగా బొడిపెలు రావడంతో పశువులు మేత తినక అనారోగ్యానికి గురవుతున్నాయని వారు తెలిపారు. పశువులు మృత్యువాత పడక ముందే సంబంధిత శాఖ అధికారులు స్పందించి వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని రైతులు పేర్కొంటున్నారు.

త్రాగునీటి లీకేజీలపై దృష్టి సారించండి

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : నగరంలో త్రాగునీటి పైపులైన్ ల లీకేజీలపై దృష్టి సారించాలని అధికారులకు నగర మేయర్ మహమ్మద్ వసీం ఆదేశించారు. నగరంలోని పోలీస్ పేరెడ్ గ్రౌండ్ ఎదుట త్రాగునీటి పైప్ లైన్ లీకేజీ అవుతుండటంతో బుధవారం నగర మేయర్ మహమ్మద్ వసీం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తక్షణమే లికేజీని అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు.నగరంలో ఎక్కడ త్రాగునీటి పైపులైన్ లీకేజీల వల్ల త్రాగునీరు వృధా కాకుండా చూడాలని సూచించారు.నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఎక్కడన్నా లికేజీలు గుర్తిస్తే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.మేయర్ వెంట కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనాల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో నూతనంగా మంజూరైన మూడు అంగన్వాడి భవనాలకు ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో భవనానికి 16 లక్షలు చొప్పున 48 లక్షల రూపాయలు విధులు మంజూరయ్యాయి అని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, నాడు- నేడు కింద అంగన్వాడి కేంద్రాల్లో అన్ని వసతులతో కూడినటువంటి భవనాలను నిర్మిస్తున్నారని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, మండల ఇంజనీర్ మంజునాథ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మా వతి, ఎంపీటీసీలు పాపన్న, ముద్దయ్య, మునయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు రామచంద్ర, లాలెప్ప ,గురు ప్రసాద్ , గురు,అంజి, హనుమంతు గోపాలు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెరుగైన సేవలను అందించాలి

విశాలాంధ్ర-రాప్తాడు : గర్భిణులకు మెరుగైన సేవలను అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విశ్వనాథయ్య సూచించారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించి ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పిఎంఎస్ఎంఎ) కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ పరిశీలించారు. ప్రతి నెలా 9న ఈ కార్యక్రమాన్ని అన్ని ఆసుపత్రుల్లో నిర్వహిస్తున్న విషయం విదితమేనన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి ఎప్పటికప్పుడు తగు సూచనలు, వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రసవ సమయం ముందుగానే తెలియజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రసవాల వివరాలను ఎంఎస్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. గర్భిణులకు పౌష్టికాహారం విధిగా అందాలని, మహిళా శిశు సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకుంటూ వారికి సంపూర్ణ పోషణ కిట్లు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆకుకూరలు వినియోగించాలని, బెల్లం, నువ్వులతో చేసిన పదార్థాలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. రక్తపోటు, రక్తహీనత, మధుమేహం, హిమోగ్లోబిన్ మొదలగు తనిఖీలు నిర్వహించడం ద్వారా కాన్పు సమయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజే షన్ అధికారి డాక్టర్ యుగంధర్, పీహెచ్సీ డాక్టర్ శివకృష్ణ, సూపర్వైజర్లు అరుణ, లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం పై విచారణ చేపట్టిన డిప్యూటీ డిఈఓ

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్: మండలంలోని టీ వీరాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎం బసిర అహ్మద్ పై ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టినట్లు డిప్యూటీ డిఎంహెచ్వో శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఎంఈఓ నాగమణి ఆధ్వర్యంలో యం డి యం ఏజెన్సీ సభ్యులు ఉపాధ్యాయులతో కలిపి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు ప్రజలు హెచ్‌ఎం బసిరాములపై ఆయన ప్రవర్తిస్తున్న తీరును ఎండగట్టారు. పాఠశాలలో విద్యార్థులకు అందించాల్సిన చెక్కీలు, కోడిగుడ్లు, బియ్యం తదితర వాటిపై హెచ్‌ఎం బసిరహ్మద్ సరైన సమాధానం చెప్పకపోవడం గమనార్హం. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి పని చేస్తేనే పాఠశాలలు సక్రమంగా జరుగుతాయి అన్నారు.ఉపాధ్యాయులు ఎం డి ఎం సభ్యులు గ్రామస్తులతో విడివిడిగా అభిప్రాయా లను తీసుకొని అందిస్తున్నట్లు తెలిపారు. సేకరించిన సమాచారాన్ని జెడిఏకు అందిస్తున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, గ్రామస్తులు,ఉపాధ్యాయులు, విటమిన్స్ ఏజెన్సీ సభ్యులు, స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపి పదవికి రాజీనామా

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల అధ్యక్షులు బోయ నాగలక్ష్మి బుధవారం తన పదవికి రాజీనామా జిల్లా జడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డికి రాజీనామా అందజేసినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలు ఒప్పందం ప్రకారం సంవత్సరం పాటు తమ పదవి కొనసాగించినట్లు కావున తాము రాజీనామా చేసినట్లు బోయ నాగలక్ష్మి తెలిపారు.

విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

విశాలాంధ్ర-(బ్రహ్మసముద్రం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అన్యాయం చేస్తే సహించేది లేదని కలెక్టరు నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం బెలు గుప్ప తదితర మండలాల లోని పలు పాఠశా లలను ఆకస్మికంగా తనిఖీ నిర్వ హించారు. బోరంపల్లి హను మరెడ్డి పల్లి కాల్వపల్లి పాఠశాలలను అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు.విద్యార్థులతో కలెక్టర్ విద్య మధ్యాహ్నం భోజనం ఉపాధ్యా యులు పనితీరును ఆయా గ్రామ సర్పంచులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రు లతో అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ విద్యతో పాటు మధ్యాహ్న భోజనం తదితర వాటిల్లో అన్యాయం చేస్తే అధికారులను సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్పంచు లు ఎంపీడీవోలు ఎంఈఓలు పాల్గొన్నారు.

మాళాపురం వద్ద ఆటో బోల్తా

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని మాళాపురం గ్రామం వద్ద అటా బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ గోపాల్ నాయక్ తీవ్రంగా గాయాలయ్యాయి. బెలుగుప్ప మండలం చాపిరి తాండ గ్రామానికి చెందిన గోపాల్ నాయక్ ఆటోలో ఏపి 02టిఏ 6217 ఉరవకొండ నుంచి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆట బోల్తా పడింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న విడపనకల్ పోలీసులు గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

పథకాల పేరిట మోసం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర - రాయదుర్గం : పథకాల పేరిట మోసం చేస్తున్న ప్రభుత్వం అర కొరగా ఇస్తూ ప్రజలను మభ్య పెడుతుందని జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్య వంతుల్ని చేయాలని పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు బుధవారం ఉదయం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అర కొర సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజల్ని మోసం చేస్తోందని ప్రజలకు గోరంత సాయం చేసి, కొండంత చేశామని ప్రచారం చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక నిర్ణయాల వల్ల రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అయ్యిందని. ఏ ముఖ్యమంత్రి చేయనన్ని దుర్మార్గాలు, అన్యాయలు జగన్ చేశారని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి, పాలనను అస్తవ్యస్తం చేసిన ఘనత జగన్ కి చెందుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే , కొత్త పరిశ్రమలు రావాలన్న, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్న ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, రాయదుర్గంలో కాపు రామచంద్రారెడ్డిని గద్దె దించడానికి వార్డు కమిటీ కార్యకర్త నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇనాయత్ బాషా, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జమీల్ ఖాన్, జిల్లా బిసి సెల్ నాయకులు పోరాళ్ల ధనర్జున, భజంత్రీ కృష్ణ, మాజీ కౌన్సిలర్ వై.వెంకటేశులు, నాయకుల తిప్పేస్వామి, బిదూరు తిప్పేస్వామి, సిమెంట్ శీనా, కెడిమి తిప్పేస్వామి,ఎల్లప్ప,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ద్విచక్ర వాహనం అదపుతప్పి క్రిందకు పడటంతో హరిజన ఈరన్న(26) అనే యువకుడు మృతి చెందాడు. ఎస్సై శివ, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన హరిజన ఈరన్న ఓ కిరాణా షాపులో పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. మంగళవారం వ్యక్తిగత పనిమీద బళ్లారికి ద్విచక్ర వాహనంలో వెళ్లి తిరిగి వస్తుండగా శ్రీనివాస్‌క్యాంప్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రిందకు పడింది. దీంతో ఈరన్న తలకు భలమైన గాయాలు కావడంతో ఆంబులెన్స్‌లో బళ్లారి విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య గౌరమ్మ ఉంది. మృతుడి తండ్రి గంగన్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ తెలిపారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వైద్యాధికారి కుమార్ రాజు తెలిపారు. బుధవారం మండలంలోని ఏళంజి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగాగర్భిణులకు, బాలింతలకు,వృద్ధులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఉమాదేవి, ఎంఎల్ హెచ్ పి ఉపేంద్ర నాయక్, ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల గుర్తింపు గ్రామ సభ ఏర్పాటు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల ఉండబండ గ్రామ పంచాయతీ పరిధిలోని డ్రైనేజీ, సిసిరోడ్ రహదారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బుధవారం గ్రామసభలో సభ్యులు చర్చించినట్లు గ్రామ సర్పంచ్ పాటీల్ అన్నపూర్ణ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాబోయే 2023-2024 సంవత్సరానికి లేబర్ బడ్జెట్ మరియు పనుల ఆమోదం కొరకు గ్రామ సభ నిర్వహించారు. వంద రోజుల పనుల్లో భాగంగా కూలీలకు కల్పించాల్సిన పనుల గురించి చర్చించడం జరిగింది. గ్రామంలోన పలు వార్డులో నెలకొన్న ముఖ్యంగా డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలపై స్థానిక వార్డు మెంబర్‌లు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ గోవింద్ నాయక్ పంచాయతీ సెక్రెటరీ మూనాఫ్ టీఏ రాంమోహన్ ,వార్డు సభ్యులు ఎప్ఏ దుర్గన్న సచివాలయం సిబ్బంది.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మురికి నీరు తొలగింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో డ్రైవర్స్ కాలనీ, మరియు ఎస్ఎల్ఎన్ కాలనీల్లో రోడ్డు మీద మురుగు నీరు చేరడంతో రోడ్డు మొత్తం బురదమయం అయింది. ఈ విషయాన్ని స్థానిక వైసిపి నాయకులు ప్రజలు శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డికి తెలపడంతో ఆయన వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మురికి నీటిని తక్షణమే తొలగించాలని, ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయడంతో కార్యదర్శి గౌస్ సాహెబ్ వెంటనే స్పందించి పంచాయతీ సిబ్బంది చేత మురికి నీరును తొలగింప చేశారు. అంతేకాకుండా మురుగునీటి కోసం సిబ్బంది చేత గుంతలు ఏర్పాటు చేశారు. ప్రజలు ఎవరు మురుకినీరు రోడ్ల పైకి వదలకూడదని, అలా వదిలిన వారిపై జరిమానా విధిస్తామని కార్యదర్శి తెలిపారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా మురుగునీటి కాలువ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు ఆర్కెట్ జిలాన్, ఆరే రాజశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో నేటి నుండి గజ గౌరీ దేవి ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఈ నెల 11వ తేదీన ఉద్దేహల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలకు మొదటి బహుమతి రూ.20,000, రెండో బహుమతి రూ.15 వేల రూపాయలు, మూడో బహుమతి పదివేల రూపాయలు, నాలుగో బహుమతి రూ.8,000 రూపాయలు, ఐదో బహుమతి రూ.5,000 రూపాయలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఉత్సాహంగా, ఉల్లాసంగా ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర - రాప్తాడు : నియోజకవర్గం జగనన్న క్రీడా సంబరాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో బుధవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని ఆత్మకూరు, రాప్తాడు, కనగానపల్లి, సికె పల్లి, అనంతపురం రూరల్ మండలాల నుండి కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులు, క్రీడాకారిణులు హాజరై తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు క్రీడల పై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో విస్తృత అవకాశాలు పొందవచ్చు అన్నారు క్రీడ కోటాలో విద్య, ఉద్యోగా వకాశాల్లో క్రీడాకోటాలో రెండు శాతం రిజర్వేషన్ వెసులుబాటు ఉందన్నారు. నియోజకవర్గ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటి జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. నేడు ఆర్డీటీ క్రీడా మైదానంలో రాప్తాడు నియోజకవర్గం క్రికెట్ జట్టు ఎంపికకు పురుషులకు పోటీలు జరుగుతాయని పీడీ ఎన్. కేశవమూర్తి తెలిపారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ సాల్మన్, వైస్ ఎంపీపీ వరలక్ష్మి, వైసీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజనేయులు, ఎంఈఓ మల్లికార్జున, హెచ్ఎం బి.నరసింహులు, పీడీ, పీఈటీ లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ సెలెక్టర్లుగా పీడీలు జగదీష్, శివశరణప్ప, నాగమణి, వాలీబాల్ సెలక్టర్లుగా సిరాజుద్దీన్, ముస్తఫా, అంజలి వ్యవహరించారు. పోటీలకు హాజరైన క్రీడాకారులకు వైసీపీ యూత్ కన్వీనర్ సత్తిరెడ్డి భోజన సదుపాయం కల్పించారు.

పెన్నా హోబిలంలో సినిమా షూటింగ్ సందడి

విశాలాంధ్ర- ఉరవకొండ : బాలకృష్ణ కథానాయకుడిగా నిర్మిస్తున్న వీరసింహారెడ్డి చిత్రం యొక్క షూటింగ్ బుధవారం ఉరవకొండ మండలం పెన్నా హెూబిలంలో జరిగింది. చిత్ర నిర్మాణానికి సంబంధించిన సిబ్బంది వివిధ సన్నివేశాలను అక్కడ చిత్రీకరించారు. చిత్రం యొక్క సిబ్బంది నరసింహ స్వామిని దర్శించు కున్నారు. మరో రెండు రోజుల పాటు మండలం లోని వివిధ ప్రాంతాల్లో చిత్రం యొక్క షూటింగ్ సన్నివేశాలను నిర్వహిస్తున్నట్లు చిత్ర నిర్వాహ కులు తెలిపారు. బాలకృష్ణ కూడా ఈ షూటింగ్ సన్నివేశాలలో పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు.

ఉత్తమ వైద్య సేవ అవార్డు అందజేత

విశాలాంధ్ర-విడపనకల్లు : జాతీయ స్థాయి నాణ్యత ప్రమాణాలు సంస్థ గత సంవత్సరంపర్యవేక్షించినపుడు 100 కి 86 శాతం ప్రమాణాలు పాటించినందుకు మంగళవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాల్ లో కలెక్టర్ యస్.నాగలక్ష్మి, డాక్టర్ బి.విస్వనాథయ్య, జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ క్రిష్ణవేణి డి.సీ.హెచ్.ఎస్. చేతులమీదుగా అవార్డును విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జే.వి.శ్రీధర్ వైద్యాధికారి అందుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలను అందజేశారు అని తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com కర్నూలు, గురువారం 10, నవంబర్ 2022

నా భర్తను చంపేశారు నాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : నా భర్తను చంపి చెరువులో పడేశారని, నాకు న్యాయం చేయాలని మృతుని భార్య బేబీ దేవి కోరారు. బుధవారం గణేష్ కూడలిలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకురాళ్లతో కలిసి ఆమె విలేకరు లతో మాట్లాడుతూ పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామంలో నివసిస్తున్నామన్నారు. నా భర్త (గొల్ల సోమశేఖర్) గొర్రెలు కాసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. గత మూడు నెలల క్రితం నా భర్త చెరువులో తేలాడని ఇంతకు ముందు రోజు శ్రీనివాస్ నాయక్ అనే వ్యక్తి వచ్చి నా భర్త చొక్కా పట్టుకుని తీర్చుకుంటూ వెళ్ళాడని ఆ భర్తను ఎందుకు ఈడ్చు కొని వెళ్తున్నావ్ అని అడగగా నాకు 800 రూపాయలు అప్పు ఉన్నాడన్నారన్నారు. ఆ డబ్బు మేము ఇస్తాము అన్న వదల లేదన్నారు. ఆరోజు నుంచి నా మొత్తం ఇంటికి రాలేదని శ్రీనివాస్ నాయక్ ఇంటి దగ్గరికి వెళ్లి నా భర్త ఎక్కడు న్నాడని అడుగ నాకు తెలియదని సమాధానం ఇచ్చారన్నారు. రెండు రోజుల తర్వాత శ్రీనివాస్ నాయక్ సుధాకర్లు నీ భర్త చెరువులో పడి చనిపోయాడు అన్నారని తెలిపారు అన్నారు. నా భర్త శరీరంపై గాయాలు ఉన్నాయని అడుగగా కాలుజారి చెరువులో పడిపోయి ఉంటాడని సమాధానం చెప్పారు అన్నారు. పుట్టపర్తి రూరల్ పోలీసులకు నా భర్త సమాచారం అందించగా, మేము హిందూపురం గణేష్ నిమజ్జనం లో ఉన్నామని శవాన్ని పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళమన్నారు అన్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని తెలిపారు అన్నారు. గాయాలు ఉన్నాయని మేము వాదించగా,రిపోర్టును ల్యాబ్ కు పంపుతామని,అక్కడి నుంచి రావడానికి రెండు నెలలు పడుతుంది అన్నారు.అయినా ఇంతవరకు పోలీసులు పోస్టుమార్టం రిపోర్టు మాకు అందజేయలేదని తెలిపారు. పోలీసులు వెంటనే స్పందించి శ్రీనివాసులు నాయక్ సుధాకర్ ను వెంటనే అరెస్ట్ చేసి విచారించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, పట్టణ జాయింట్ సెక్రెటరీ నూరుమహమ్మద్,మహిళా సమైక్య నాయకురాలు జయలక్ష్మి, మృతిని తల్లిదండ్రులు ఆంజనేయులు, రామాంజినమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

భూ కుంభకోణంలో బాధ్యులపై కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: నకిలీ పట్టాల భూ కుంభకోణంలో అసలు బాధ్యులపై కేసులు నమోదు చేయాలని సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి జిల్లా కేంద్రం అయిన తర్వాత అనేక భూ కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఈ మధ్యకాలంలో రెవెన్యూ అధికారులు సస్పెండ్ కావడంతో ప్రజల్లో భయాందోళన నెలకొందన్నారు. రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి 1954 సంవత్సరం కంటే ముందు పట్టాలు ఇచ్చినట్టు, కొన్నట్టు నకిలీ పాసు పుస్తకాలు తయారుచేస్తున్నారని, అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి వారి పైన లోతుగా దర్యాప్తు జరిపి కుంభకోణాలు పాల్పడుతున్నటువంటి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. ఇప్పటికైనా శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రజల ఆస్తులకు ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐగా కోరుతున్నామన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని యం.వేమయ్య కోరుతున్నామన్నారు.

ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు పోరాటాలు ఆగవు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు మా పోరాటాలు ఆగవని ధర్మవరం నియోజక వర్గం టిడిపి రజక సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు మాల్యవంతం నారాయణస్వామి,జిల్లా నాయకుడు బద్దలాపురం నరసింహులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే కార్యక్రమంలో భాగంగా బుధవారం అఖిలభారత దోబీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మొగ్గ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నా చౌక్ వద్ద మహా ధర్నాను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ మహా ధర్నా కార్యక్రమానికి సంఘీభావమును బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర,మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా, రజక ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు,టిడిపి రజక సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గుర్రపు శార రామకృష్ణులు పాల్గొన్నారు. అంతేకాకుండా ధర్మవరం నియోజకవర్గం నుంచి వందల సంఖ్యలో ఆ ధర్నాకు పాల్గొనడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ నాయకులు మస్తాన్, కొత్తకోట రామాంజనేయులు, టైలర్ నరసింహులు, ఒంటి కొండ అక్కులప్ప, రాప్తాడు రాజు పాల్గొన్నారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - నల్లచెరువు రూరల్ : మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామంలో నేడు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉదయం 7గంటలకు జరగనున్నదిని, కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దా రెడ్డి పాల్గొన్నట్లు ఎంపీపీ రమణారెడ్డి ఒకప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని తెలిపారు.

అకౌంట్లోనే నిధులు జమ చేయాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: తమ అకౌంట్లోనే 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేయాలని సర్పంచులు రవికుమార్,అలివేలమ్మ, గీతా బాయ్, రత్నమ్మ, ప్రకాష్, నరేందర్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సిద్దారెడ్డికి వినత పత్రం అందజేశారు. తమ ఖాతాలోనే కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులను జమ చేస్తామని తెలిపిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల అకౌంట్కు జమ చేసి 50%కరెంటు బిల్లులకు 25 శాతం పారిశుద్ధ్య కార్మికు లకు ఖర్చు చేయాలని సూచించారు. తక్షణమే వీటిని రద్దుచేసి తమ ఖాతాల్లో జమ చేయాలని వారు కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర - తలుపుల : మేజర్ పంచాయతీ పరిధిలోని ఎగువపేటకు చెందిన టువంటి వైష్ణవి భర్త హరి అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యం సమస్య లతో బాధపడుతున్న నేపథ్యంలో వారి విషయం ఉప సర్పంచ్ డీకే బాబు దృష్టికి రావడంతో ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి ఆదేశాల మేరకు డీకే బాబు తక్షణ సహాయం 5000 రూపాయలు అందించడం జరిగింది. వారికి అన్ని విధాల సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.బీసీ కాలనీ శ్రీనాథ్, గంగరాజు, బురుజు పల్లి గంగాధర్,ఓబుల్‌రెడ్డి, శ్రీధర్,కాలేజ్ చైర్మన్ అంజి పాల్గొన్నారు.

ఉచిత వివాహాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: శ్రీ సత్య సాయి జిల్లా చెన్నై కొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామం లో గల శ్రీ సద్గురు యోగి నారే యణ తాతయ్య ఆశ్రమంలో డిసెంబర్ 11వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల 45 నిమిషాల నుండి 11 గంటల 45 నిమిషాల లోపు ఉచిత సామూహిక వివాహాలను నిర్వహించడం జరుగుతుందని ఆశ్రమ కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ పేర్కొన్నారు. పట్టణంలో కొత్తపేటలో బుధవారం అధ్యక్షులతోపాటు జింక రాజేంద్రప్రసాద్, ఆదినారాయణ, ఓబులేసు,వెంకటరాముడు, అరుణ్ కుమార్, వేమిరెడ్డి ప్రసాద్ రెడ్డిలు కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతల ఉదార ఆర్థిక సహాయంతో,బసంపల్లి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పేదల కుటుంబంలో ఉన్నవారు, తమ పిల్లల వివాహాలు చేయలేని స్థితిలో ఉన్నవారు, ఆశ్రమ కమిటీ వారితో కలిసి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. వధువు వయస్సు 18 సంవత్సరాలు వరుడు వయస్సు 21 సంవత్సరాలు తప్పక ఆధారాలతో సహా ఉండాలని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 10వ తేదీ శనివారం రాత్రి 8 గంటలకు వాన రాశి బాలకృష్ణ భాగవతులు చే సద్గురు యోగి నారేయన తాతయ్య వారి బుర్రకథ కూడా ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8374552424 లేదా 9440286620 కు సంప్రదించాలన్నరు.

వీధి కుక్కలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో వీధి కుక్కలతో పిల్లలు ప్రజలు అందరూ భయంతో బెంబేలెత్తుతున్నారు. పిల్లలు స్కూల్ కి వెళ్లాలన్నా బయట వెళ్లి ఆడుకోవాలన్నా వీధి కుక్కలతో భయపడుతున్నారు. ప్రతి వీధిలోనూ కుక్కలు గుంపులు గుంపులుగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల దాడిలో గాయపడుతున్న వారి సంఖ్య రోజురోజు కు పెరుగుతుంది. మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటలకు ఎక్కువగా కుక్క కాటు బాధితులు వస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కుక్కల బెడద తగ్గించి వాటికి సంతాన శాస్త్ర చికిత్స చేయడం వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లి తగు నిర్ణయం తీసుకోవాలని, సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

విశాలాంధ్ర-పెనుగొండ: జాతీయ న్యాయ సేవ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం శంకర్రావు చైర్మన్, మండల న్యాయ సేవ సమితి,పెనుకొండ ,ముజీబ్ పసపల సయ్యద్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, వారి అధ్యక్షతన సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు కాంప్లెక్స్ నందు సమావేశం ఏర్పాటు చేయడమెనది. కక్ష దారులు ఈనెల 12 వ తారీకు జరుగు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, న్యాయ సంబంధమైన విషయాలు తెలుసు కొని కక్ష దారులు తమ జీవితంను ఆనందమయం చేసుకోవాలని జడ్జి కోరారు. కక్ష దారులు విషయాలు తెలుసుకొనే తమ జీవితంను ఆనందమయం చేసుకోవాలని జడ్జి తెలియజేశారు. కొన్ని సమస్యలను రాజీకి పోవడం వలన మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్య అధితులుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,మలి రెడ్డి,భాస్కర్‌రెడ్డి, ఏజీపిడి నాగరాజు,మోహన్‌నాయక్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఓటు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని సంక్షేమానికి,అభివృద్ధికి పునాది లాంటిది ఓటు అని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగర పంచాయతీలోని ప్రశాంతి గ్రామ్ సమీపంలో గల ఎంబీఏ కళాశాలలో స్విప్ కార్యక్రమం నిర్వహించి ఓటు హక్కు ఓటరు నమోదు, సవరణలు మార్పులు చేర్పులు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలలో మంచి అభ్యర్థికి ఓటు వేసి అభివృద్ధికి దోహదపడాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణను విడుదల చేసిన నేపథ్యంలో ఓటరు జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు తప్పుగా ఉన్న పేర్లు చిరునామా సవరణ చేసేందుకు వెసులుబాటు కల్పించిందని, నూతన ఓటరు నమోదుకు అవకాశం కల్పించిందని,యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.విద్యావంతులు, విద్యార్థులు ఓటు ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఓటర్ నమోదు, ఆధార్ అనుసంధానం గురించి కలెక్టర్ వివరించారు.విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని,దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లాలో 20 లక్షల జనాభా ఉండగా ఇందులో 13 లక్షల మంది ఓటర్లుగా నమోదైనట్లు తెలిపారు. అనంతరం రెండు మాసాలుగా రూపొందించిన ఓటర్ల నమోదు జాబితాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భాగ్యరేఖ, తాసిల్దారు దేవేంద్ర నాయక్, ఎన్నికల విభాగం తాసిల్దారు నరసింహులు, స్పందన తాసిల్దారు గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ సెంథిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేని సమావేశాలు ఎందుకు..?

విశాలాంధ్ర-కొత్తచెరువు: గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించే వారే కరువైనారని సర్పంచులు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు కోరారు. మండల సర్వసభ సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆర్ గాయత్రి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. గ్రామాల్లో తాగు నీరు రహదారులు విద్యుత్తు లైన్లో మార్చాలని గత సమావేశంలో కూడా చెప్పినా కూడా

ఇప్పటికీ వాటిని పరిష్కరించలేదని సర్పంచులు తెలిపారు. మండల పరిధిలోని తిరుమల దేవరపల్లి విద్యుత్ లెవెన్ కె.వి వైరు చేతికి అందే ఎత్తులో ఉన్నాయని, ఆ వైర్లని మార్చాలని పలుసార్లు విద్యుత్తు అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోలేదని సర్పంచులు కోరారు.ఎంపీడీవో సిద్దారెడ్డి మాట్లాడుతూ మండల సమావేశంలో ప్రజా ప్రతినిధులు చర్చించిన సమస్యలను ఎమ్మెల్యే ఉన్నతా ధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేకి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధారెడ్డి, తాహసిల్దార్ రామాంజనేయరెడ్డి, పి ఆర్ జె ఈ నాగరాజు, ట్రాన్స్కో వెంకటేష్ నాయక్,ఏవిఎం నాగేంద్ర,ఏపీవో నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, సూపర్వైజర్ పుష్పలత, ఎంఈఓ గోపాల్ నాయక్,జడ్పిటిసి గంగాదేవి,వైస్ ఎంపీపీలు సరళ, గంగరాజు, సర్పంచులు రత్నమ్మ నరేందర్ రెడ్డి గీతా బాయ్ అలివేలమ్మ ఎంపీటీసీ సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

52 జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను, వడ్డెరలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు 52 జీవోను అమలు చేయడం గిరిజనులకు శాపంగా మారిందని, వెంటనే జీవోను రద్దు చేసి ఎస్టీ జాబితాలోకి చేర్చడానికి ఉపసమరించు కోవాలని శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరంలో బంజారా సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, అడ్వకేట్ తిప్పా నాయక్, సర్పంచ్ సరోజా నాగే నాయక్, రమా రంగనాయక్, వాసుదేవ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, రిటైర్డ్ ఉపాధ్యాయులు గనే నాయక్, బంజారా సంఘం జేఏసీ నాయకులు ఎస్కే మహేష్ నాయక్, కాలే నాయక్, జడ్పిటిసి లక్ష్మిరాం నాయక్, రమేష్ నాయక్, బాబు నాయక్, శంకర్ నాయక్, తోపాటు మండలంలోని బంజారా కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు పొలం పనులు నేర్పుతున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలం వీరాపురం పంచాయతీ వెంకటాపురం హైస్కూల్ లక్ష్మీపురం సమీపాన ఉన్న పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు నేర్పమంటే ఉపాధ్యాయులు చెరువు పక్కన ఉన్న కంపచెట్లు కొట్టించి పొలం పనులు చేస్తున్నడం చాలా అన్యాయం. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు పిల్లలయితే చదువుకోవాలి కానీ పల్లె ప్రజలలో పుట్టకోట కోసం కూలీనాల వెళ్లి పిల్లలను చదివించడానికి పంపిస్తే వీళ్ళు మాత్రం చదువులు చెప్పకుండా పనులు చేయించుకోవడం చాలా అన్యాయం. చేర దురదృష్టకరం. ఇలాంటి నీచమైన ఉపాధ్యాయులు కడుపుకు అన్నం తింటారా లేక గడ్డి తింటారా అని తల్లిదండ్రులు బహిర్గతంగానే విమర్శిస్తున్నారు. వేళ్ళకు వేలు లక్షలు కొద్ది నెలసరి జీతాలు తీసుకొని, విద్యను అందించకుండా గోబీ మంజూరి, మత్తు పానీయాలు, తెచ్చుకొని మండలానికి దూరంగా ఉన్నాం, మమ్మల్ని అడిగేవాడు లేడులే అని దుప్పటి వేసుకొని చింత చెట్టు కింద పనుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని విద్యార్థులే చెబుతున్నారు. విద్యార్థినీ విద్యార్థులతో చింతచిగురు, ఆకుకూర పచ్చిమిరపకాయలు, టమోటాలు తీసుకురావాలి అంటూ స్కూలు పక్కన ఉన్న పొలాలలో దొంగతనంగా తీసుకురావాలని వేధిస్తున్నా రని విద్యార్థుల చెప్పడం చూస్తే ఇక్కడ విద్య వ్యవస్థ ఎంత ధ్వానంగా ఉందో అర్థమవుతుంది. ఇంత జరుగుతున్న కూడా ఎంఈఓ మాత్రం నిద్ర వస్త లోనే లేపాక్షి లోనే ఉన్నాడని కొలువురు చెవులు కోరుకొంటున్నారు.

పోలీసులు ప్రజలలో మమేకం కావాలి

విశాలాంధ్ర-నల్లమాడ: పోలీస్ స్టేషన్ కు వచ్చిన వివిధ పరిష్కారాల కోసం అర్జీదారులు, ప్రజలకు పోలీసులు అంటే భయపడకుండా వుండాలంటే పోలీస్ లే ప్రజలలో మమేకం కావాలని డీఐజి రవిప్రకాష్,పోలీసులకు పిలుపు నిచ్చారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్,సర్కిల్స్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.నల్లమాడ,ఓడిచెరువు,ఆమడగూరు మండలాల పోలీస స్టేషన్‌కు సంభందించి వివిధ రికార్డులను పరిశీలించడం జరిగింది. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో దాదాపుగా 13000 వేలు వివిధ సమస్యలపై కేసులు వున్నట్లు తెలిపారు. వాటిలో 5800 కేసులు కర్ణాటక,సారాపై పట్టుబడ్డ వాటిపై కేసులు వున్నట్లు తెలిపారు. ఈ కేసుల్లో నవంబర్ 15 లోగా ఏడు వేల కేసులు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగే మట్కా ,జూదం పేకాటరాల్లపై చర్యలు చేపడుతున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులతో మర్యాద పూర్వకంగా పలకరించి వారితో మమేకమై ఫిర్యాదు ను సున్నంగా పరిశీలించి న్యాయం కోసం చర్యలు చేపట్టాలన్నారు. సివిల్ సంబంధించి కేసులపై విచారణ చేపట్టాలని తప్ప పోలీసులు పంచాయతీ లు చేయరాదని తెలిపారు. విలేకరులు పోలీస్ సర్కిల్ కార్యాలయం వైయస్ఆర్ సర్కిల్ సమీపంలో కార్యాలయం నిర్మాణం ఏర్పాటు చేశారు వాటిని పూర్తి చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన డీఐజి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. డీఐజి వెంట ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, డీఎస్పీ భవ్య కిషోర్, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ వలిభాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు పొందడం ప్రతి ఒక్కరి హక్కు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఓటు కార్డు పొందడం ప్రతి ఒక్కరి హక్కు అని ఆర్డిఓ తిప్పేనాయక్ పేర్కొన్నారు. పట్టణములోని సాయి నగర్లో గల సీతారామయ్య బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థినీలకు "ఓటు హక్కు-దానివల్ల కలుగు ప్రయోజనాలు" అన్న అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను ఆర్డీవో తో పాటు తహసిల్దార్ నీల కంఠారెడ్డి, ఎంఈఓ సుధాకర్ నాయక్, ఉప ఎన్నికల తాసిల్దార్ అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ కొండన్న, సీతారామయ్య కళాశాలల అధినేత సీతారామయ్యలు విడుదల చేశారు. అనంతరం ఆర్డిఓ తిప్పే నాయక్, తాసిల్దార్ నీలకంఠారెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వారి కార్యాలయము నుండి వచ్చిన నూతన మార్గదర్శనాల మేరకు 17 సంవత్సరాల వయసు నిండినవాళ్లు ముందస్తుగానే ఓటర్ ఐడి కొరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నూతనంగా ఓటు కొరకు దరఖాస్తుకు ఫారం-6ను విద్యార్థినిలు అందరికీ కూడా పంపిణీ చేశారు. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, దీనివలన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా ఓటు హక్కుతో మంచి నాయకుల్ని ఎన్నుకున్నప్పుడు, అభివృద్ధి బాటలో మనమందరము నడుస్తామని తెలిపారు. అదేవిధంగా నేటి యువత ఓటు హక్కు పై, తెలియని వారికి తెలిసేలా అవగాహన కల్పించినప్పుడు, ఓటర్ కార్డుకు తగిన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులందరూ కూడా తప్పనిసరిగా అర్హత గల వయసుతో ఓటు గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.కళాశాల అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

గర్భవతులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

విశాలాంధ్ర-పరిగి: గర్భవతులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని,ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నవీన పేర్కొన్నారు. బుధవారం పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృ వందన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నవీన ఆధ్వర్యంలో 87 మంది సమస్యాత్మక గర్భవతులకు గర్భస్థ పిండ హృదయ స్పందన,రక్త పీడన,మధుమేహం,బరువు,ఎత్తు,హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.గర్భవ తులకు,సహాయకులకు,దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసినారు.

ఆకస్మికంగా బ్రాందీ షాపులు తనిఖీలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని బ్రాందీ షాపులను బార్లను బుధవారం ఎక్సైజ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో డిసి మునిస్వామి, ఏ ఈ ఎస్ నరసింహులు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అక్రమాలు జరగలేదని తెలిపారు. బార్లలో కూడా లూస్ అమ్మకూడదని తెలిపారు. సిఐ కృష్ణమూర్తి, ఎస్సై నారాయణ, ఇతర ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర-సోమందేపల్లి: మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో సబ్ అడిషనల్ ఎస్పీ,ఎన్ఫోర్స్మెంట్ సూపరిండేట్ రవికుమార్ ఆదేశాల మేరకు,బుధవారం మండలం పరిధిలోని పత్తి కుంటపల్లి సమీపంలో హిందూపురం రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా కారులో ఒక వ్యక్తి అక్రమంగా పది కేసుల కర్ణాటక మద్యం తరలిస్తుండగా వ్యక్తిని అరెస్టు చేసి కారును సీజ్ చేసామని సెబ్ సిఐ శ్రీధర్,యస్ఐ జబీవుల్లా,తెలిపారు.హెడ్‌కానిస్టేబుల్స్ శంకర్నాయక్, రామనరావ్,భాస్కర్,కానిస్టేబుల్స్‌నాగార్జున,రంగధామా, పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఆరవ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం వైఎస్ఆర్సిపి నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆరో వార్డులో వీధి వీధి తిరుగుతూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుంటూ సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరిస్తూ ఇందుకూరు నారాయణరెడ్డి కొనసాగించారు.వైఎస్ఆర్సిపినాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి క్రీడలు అవసరం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: క్రీడలు శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యాన్ని కూడా పెంచుతాయని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న క్రీడా సంబరాల నియోజకవర్గస్థాయి ఎంపిక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ క్రీడా సంబరాల్లో నియోజకవర్గంలోని ధర్మవరం,బత్తలపల్లి,తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల కబడి,వాలీబాల్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. తొలుత క్రీడాకారులను చైర్మన్ లింగం నిర్మల తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ పెను జూరు నాగరాజు,మాజీ కౌన్సిలర్ ధర్మాంబా అసోసియేషన్ సహకార దర్శి ఉడుముల రామచంద్ర, వైఎస్సార్సీపీ నాయకుడు కేశవరెడ్డి, సభ అధ్యక్షులు, పాఠశాల హెచ్ఎం శైలజ లు క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాన్ని, క్రీడా వందనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ నవీన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు నాగేంద్ర, రఘునాథరావు, హరి ప్రసాద్, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, హాకీ కోచ్ హుసేన్ పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఆవరణంలో బుధవారం రెండు సంవత్సరాల ఉపాధి హామీ పనులపై సామూహిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం రెండు సంవత్సరాలకు 18 కోట్ల రూపాయల ఉపాధి పనులను సంబంధించి 1410 రకాల పనులు చేయించడం జరిగిందని, ఈ రెండు సంవత్సరాలుగా 52 వేల రూపాయలు రికవరీ వ్యయంను గుర్తించామని అధికారులు తెలిపారు.ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీడీలు శివానంద నాయక్, పకీరప్ప, విజిలెన్స్ అధికారి రాజ్ కుమార్, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, మండలంలోని సర్పంచులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: క్రీడా పోటీలలో విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని డి ఎస్ డి ఓ జగన్నాథ్ రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నియోజకవర్గంలోనే మండల స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులకు బుధవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో, కబాడ్డీ, క్రికెట్, లాంగ్ జంప్, వాలీబాల్ తదితర క్రీడా పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్ కుమార్,రాజీవ్ దేవ్,హెచ్ఎంచిన్న కృష్ణారెడ్డి, జిల్లాకార్యదర్శి అంజన్న,పీఈటీలు రామకృష్ణ,వెంకటేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోటీలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈనెల 27వ తేదీ ఆదివారం భగవద్గీత జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శమీనారాయణ స్వామి దేవస్థానంలో ఉదయం 9గంటలకు పాఠశాల పిల్లలకు భగవద్గీత పఠన పోటీలను నిర్వహించడం జరుగుతుందని గీత భక్త మండలి సభ్యుడు దేవత వేంకట నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ 12 సంవత్సరాల లోపు గల పిల్లలు మాత్రమే ఈ భగవద్గీత పఠనం పోటీలకు అర్హులని తెలిపారు. భగవద్గీత 12వ అధ్యాయములో భక్తి యోగం లోనివి మాత్రమే పోటీలలో నిర్వహించబడునని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు పుస్తకమును చూచి కానీ కంఠస్థముగా కానీ చెప్పవచ్చునని తెలిపారు. 12 సంవత్సరాలు పైబడిన విద్యార్థులకు భగవద్గీతలోని 11వ అధ్యాయం విశ్వరూప సందర్శన యోగములోని వాటిపై పోటీలు నిర్వహించబడును అని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి కూడా బహుమతులను ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్: 7981056665 కు సంప్రదించాలన్నారు.

ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని ఆటో రిక్షా యూనియన్ ఆటో డ్రైవర్స్ కి 11 వేల రూపాయలు యూనియన్ సంక్షేమ నిధికి ఉప సర్పంచ్ డీకే బాబు ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి ఆదేశాల మేరకు సహాయం చేశారు.ఆటో డ్రైవర్స్ కు ఎటువంటి సమస్యలు వచ్చినా తాను పరిష్కరిస్తానని డీకే బాబు హామీ ఇచ్చారు.